**Sakshi**

## ఐపీఎంలో 21 పోస్టుల భర్తీకి పచ్చజెండా

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలోని నిరుద్యోగులకు మరో శుభవార్త! రాష్ట్రంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం), పబ్లిక్ హెల్త్ ల్యాబ్స్, ఫుడ్ (హెల్త్)ల్లో 21 పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ అనుమతిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. అందులో 10 ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు, ఐదు జూనియర్ అనలిస్టులు, మూడు ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2, ఒకటి ఫార్మాసిస్ట్ గ్రేడ్-2, రెండు ల్యాబ్ అసిస్టెంట్ పోస్టులున్నాయి. వీటి ని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేయనున్నారు.